తాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ యాస్మిన్ బాషా
- అధికారులతో సమీక్ష

పంచాయతీ కార్యదర్శికి క్లోరోస్కోపు అందజేస్తున్న కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల, మార్చి 28: జిల్లాలో తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ యాస్మిన్ బాషా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలో గురువారం ఆమె వివిధ శాఖల అధికారులతో తాగునీటి ఎద్దడి నివారణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, సమ్మర్ యాక్షన్ ప్లాన్ గురించి దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో తాగు నీటి సమస్య రాకుండా చూడాలని ఆదేశించారు. ప్రతి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, అవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాల్లో రోజుకు రెండుసార్లు గ్రామ పంచాయతీ ట్యాంకర్‌తో నీళ్లు పోయించాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా చూడాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. మూడు, నాలుగు రోజుల్లో మంచినీటి పైప్‌లైన్లు, చేతిపంపులు, మోటర్లకు మరమ్మతులు చేపట్టాలని, మంచినీటి ట్యాంక్‌లను శుభ్రం చేయించాలని సూచించారు. ప్రతి నెల 1, 11, 21వ తేదీల్లో మంచినీటి ట్యాంక్‌లను బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ ప్రత్యేకాధికారులను, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. వాటర్ టెస్టింగ్‌కు సంబంధించిన క్లోరోస్కోపులను 380 పంచాయతీలకు, ఐదు మున్సిపాలిటీలకు కలెక్టర్, అదనపు కలెక్టర్ పంపిణీ చేశారు. సమావేశంలో డీపీవో దేవరాజ్, సీఈవో రఘువరన్, డీఆర్డీవో సంపత్ రావు, ఈఈ సతీశ్, జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

అధునాతన పద్ధతిలో పంటలు సాగు చేయాలి

మాట్లాడుతున్న జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ వెంకటరమణ

జగిత్యాల టౌన్, మార్చి 28: రైతులు అధునాత పద్ధతిలో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి వస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ ఎం వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని పోలాస వ్యవసాయ పరిశోధన స్థానంలో గురువారం ఉత్తర తెలంగాణ మండల పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డాక్టర్ ఎం వెంకటరమణ మాట్లాడుతూ, పరిశోధన స్థానంలోని యాంత్రీకరణను రైతులు వినియోగించుకొని పంటలు సాగు చేయాలన్నారు. వాతావరణంలో వస్తున్న మార్పులను రైతులు గ్రహించి వాటికి అనుగుణంగా శాస్త్రవేత్తలు సూచించిన పంటలను మాత్రమే సాగు చేయాలన్నారు. వరికి బదులు ఇతర పంటలను సాగు చేస్తే అధిక లాభాలు పొందవచ్చన్నారు. డాక్టర్ లీలారాణి మాట్లాడుతూ, వివిధ జిల్లాల్లో ఉన్న పంటల సరళి, కొత్త పంటల సరళిని ప్రజంటేషన్ రూపంలో రైతులకు వివరించారు. అనంతరం అభ్యుదయ రైతులను, అధికారులను రిజిస్ట్రార్, పరిశోధన సంచాలకులు, విస్తరణ సంచాలకులు, ఏడీఆర్ సన్మానించారు. కార్యక్రమంలో రైతులు, ప్రధాన శాస్త్రవేత్తలు, శాస్త్రవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మేడిపల్లి, మార్చి 28: మేడిపల్లి మండలం కొండాపూర్ శివారులో ఎస్సారెస్పీ కాలువలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ హసన్ మహ్మద్ తెలిపారు. సుమారు 45 సంవత్సరాలు ఉంటాయని, మృతదేహాన్ని జగిత్యాల ప్రభుత్వ దవాఖాన మార్చురీలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. సమాచారం తెలిసిన వారు కోరుట్ల సీఐ సెల్ నంబర్ 87126 56820, మేడిపల్లి ఎస్ఐ సెల్ నంబర్ 87126 56792లో సంప్రదించాలని కోరారు. కొండాపూర్ కార్యదర్శి సయ్యద్ ఇషాక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

ఆలయానికి విరాళం

కొడిమ్యాల, మార్చి 28: మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన మారు తిరుపతిరెడ్డి-రాజశ్రీ దంపతులు గురువారం రూ. 55,116 అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

కథలాపూర్, మార్చి 28: ప్రతి గ్రామ పంచాయతీ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయాలని ఎంపీడీవో శంకర్, ఎంపీవో ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వారు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో మంచినీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం చేయకుండా పంప్ ఆపరేటర్లను అప్రమత్తం చేయాలన్నారు. తాగునీటి సమస్య తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. మంచినీటి పైప్‌లైన్లకు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు.

బార్ అసోసియేషన్ల కార్యవర్గం

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 28: జగిత్యాల బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా డబ్బు లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా భూమి రమణ, ఉపాధ్యక్షుడిగా వెంకటేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీగా జున్ను రాజేందర్, ట్రెజరర్‌గా కర్నె హరిదాస్, లైబ్రరీ సెక్రటరీగా బండారి రమేశ్‌కుమార్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా కొత్తపెల్లి గంగరాజం, మహిళా ప్రతినిధిగా రావుల సరిత, కార్యవర్గ సభ్యులుగా తుమ్మనపెల్లి రమేశ్, రామిడి జగన్, కరుణాకర్, పోలంపెల్లి లక్ష్మణ్, ఆరుముల్ల రమేశ్, శీలం తిరుపతి, గుడికందుల మహేశ్, కృష్ణ, పాదం హారిక ఎన్నికయ్యారు. అధ్యక్షుడు డబ్బు లక్ష్మారెడ్డిని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అభినందించారు.

మెట్‌పల్లి, మార్చి 28: మెట్‌పల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పుప్పాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శిగా తునికి వేణుగోపాల్, ఉపాధ్యక్షుడిగా ఎల్ముల రాంబాబు, సంయుక్త కార్యదర్శిగా రాంపెల్లి జగన్, కోశాధికారిగా రాజేశ్ శెట్టి, క్రీడలు, సాంస్కృతిక కార్యదర్శులుగా మగ్గిడి హరిభూషణ్, నర్సయ్య, లైబ్రరీ కార్యదర్శిగా కోట రాజారెడ్డి, మహిళా ప్రతినిధిగా స్రవంతి, సీనియర్, జూనియర్ కార్యవర్గ సభ్యులుగా ఆరుగురిని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా మగ్గిడి వెంకటనర్సయ్య, సోమ భూమేశ్వర్, కోటగిరి వెంకటనర్సయ్య, పసునూరి శ్రీనివాస్, నల్ల రాజేందర్ వ్యవహరించారు.

లింబాద్రి

రాంబాబు

కోరుట్ల, మార్చి 28: కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తన్నీరు శ్రీనివాస రావు, ఉపాధ్యక్షుడిగా తోట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా సుతారి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా రాచకొండ అలియాస్ మద్దుల రోజా, కోశాధికారిగా చిలివేరి రాజశేఖర్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కస్తూరి రమేశ్, కొంపల్లి సురేశ్, మహిళా రిప్రజెంటేటివ్‌గా చాప వందన, జూనియర్ బాడీ సభ్యులుగా లోకిని శ్రావణ్య దీప, సయ్యద్ అనాసొద్దీన్, ఊరడి నరేందర్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా మచ్చ వెంకటరమణామూర్తి, చెన్న విశ్వనాథం, శ్రీనివాస్, సంగ విజయసాయి వ్యవహరించారు.

తన్నీరు శ్రీనివాసరావు

ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలి

- డీఎస్పీ ఉమా మహేశ్వరరావు
- కేంద్ర బలగాలతో కవాతు

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎస్పీ ఉమామహేశ్వరరావు

ఇబ్రహీంపట్నం, మార్చి 28: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఓటు వేయాలని మెట్‌పల్లి డీఎస్పీ ఉమా మహేశ్వరరావు సూచించారు. మండల కేంద్రంలో గురువారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించగా, స్థానిక పోలీస్‌స్టేషన్ వద్ద ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి భయాందోళనకు గురికావద్దన్నారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, ఎవరైన గంజాయి రవాణా చేస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో సీఐ నవీన్, ఎస్ఐ అనిల్, పోలీస్ సిబ్బంది, కేంద్ర బలగాలు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

పెగడపల్లి, మార్చి 28: అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరిని పెగడపల్లి పోలీసులు పట్టుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జగిత్యాల డీఎస్పీ రఘుచందర్ వివరాలు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కొండాయపల్లికి చెందిన ఇడుగునూరి వంశీకృష్ణ, మరో బాలుడు గంజాయి తరలిస్తుండగా స్థానిక నంది చౌరస్తా వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. 900 గ్రాముల గంజాయితో పాటు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో మల్యాల సీఐ నీలం రవి, పెగడపల్లి ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ సత్తయ్య, పోలీస్ సిబ్బంది రవిందర్, వెంకట్‌రెడ్డి, తిరుపతి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా, గంజాయి పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఎస్పీ సన్‌ప్రీతిసింగ్, డీఎస్పీ రఘుచందర్ అభినందించారు.

వర్షాలు కురువాలి.. ప్రజలు సుభిక్షంగా ఉండాలి

వీణవంక, మార్చి 28: రానున్న వర్షాకాలంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని.. ప్రజలు సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ ఆకాంక్షించారు. గురువారం మండలంలోని మామిడాలపల్లిలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలో ఎంతో వ్యయంతో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నిర్మించడం హర్షించదగిన విషయమన్నారు. రానున్న రోజుల్లో మామిడాలపల్లి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రహరీ నిర్మాణానికి రూ.50 వేలు అందజేస్తానని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ప్రకటించారు. అనంతరం వారు వల్భాపూర్‌లో సీతారాముల కల్యాణ మహోత్సవానికి హాజరయ్యారు.

కిట్స్‌లో స్టార్టప్స్‌పై శిక్షణ

హుజూరాబాద్ రూరల్, మార్చి 28: మండలంలోని సింగాపూర్ కిట్స్ కళాశాలలో కేంద్ర ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్, కిట్స్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం చిన్నతరహా పరిశ్రమల స్థాపనపై విద్యార్థులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిట్స్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ, ఏదైనా ఒక కొత్త ఆలోచన, ఆర్థిక వనరులు కలిగి ఉన్న విద్యార్థులు స్వయంగా ఒక చిన్న తరహా పరిశ్రమ స్థాపించేందుకు ముందుకు రావాలని, దేశాభివృద్ధిలో తమ వంతు పాత్ర నిర్వహించాలని సూచించారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ కే ఈశ్వరయ్య, నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్ డిప్యూటీ మేనేజర్ పీ ముత్తు కుమారన్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల సైన్స్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ వీ సతీశ్ కుమార్, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ యోగేశ్ పుండలిక్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కళాశాల డీన్, అధ్యాపకులు

రైతులకు అవగాహన

కోరుట్ల, మార్చి 28: పట్టణంలోని పీవీ నరసింహరావు పశు వైద్య కళాశాలలో గురువారం పశు వైద్య విశ్వ విద్యాలయం, పశు గణన క్షేత్ర సముదాయం సంయుక్త ఆధ్వర్యంలో మేడిపల్లి మండలం తొంబర్‌రావు పేట రైతులకు 'కుందేళ్ల పెంపకం, యాజమాన్య పద్ధతులు' అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా కుందేళ్ల పెంపకం ఆవశ్యకత, ప్రాముఖ్యత అంశాలతో ముద్రించిన కరపత్రాన్ని ఆసోసియేట్ డీన్ మాధవరావు, అధ్యాపకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పశు వైద్య కళాశాల వైద్యులు వెంకటేశ్వర్లు, రాజేశ్వర్, సురేశ్, రమ్య, శిరీష, సౌమ్య, అధ్యాపకులు, రైతులు పాల్గొన్నారు.

అక్రమ కలప పట్టివేత

మల్లాపూర్, మార్చి 28: గొర్రెపల్లి గ్రామంలో ఓ కొట్టంలో అక్రమంగా టేకు కలప నిల్వ చేసినట్లు అందిన సమాచారంతో అటవీశాఖ డిప్యూటీ రేంజ్ అధికారి చంద్రమౌళి ఆధ్వర్యంలో సిబ్బంది గురువారం దాడులు నిర్వహించారు. అక్రమంగా నిల్వ చేసిన కలపను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. కలప విలువ సుమారు రూ. 1.50 లక్షలు ఉంటుందని తెలిపారు. కలప అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీట్ అధికారి సత్తార్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనంలో మంటలు

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 28: జగిత్యాల పట్టణంలోని వాణీనగర్‌కు చెందిన నాగమల్ల శ్రీనివాస్ తన స్కూటీని రిపేర్ చేయిద్దామని గురువారం స్థానిక ఓ మెకానిక్ వద్దకు తీసుకెళ్లాడు. మెకానిక్ షెడ్డు ముందు స్కూటీని నిలిపి ఉంచగా, మంటలు వ్యాపించాయి. అక్కడున్న స్థానికులు స్కూటీని పక్కనే ఉన్న డ్రైనేజీలోకి నెట్టగా మంటలు ఆగిపోయాయి. స్కూటీ సగ భాగం పూర్తిగా కాలిపోయింది.

సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్, మార్చి 28: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘాల చైర్మన్లు కోరారు. రాయికల్, భూపతిపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సర్వసభ్య సమావేశాలను గురువారం నిర్వహించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో రైతులకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘాల చైర్మన్లు ఏనుగు మల్లారెడ్డి, ముత్యం రెడ్డి, వైస్‌చైర్మన్లు మోహన్ రెడ్డి, మల్లయ్యగౌడ్, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

సంపాదించుకోవచ్చు

★మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం॥ చేతివ్రాత ద్వారా నెలకు 10 వే॥ల నుండి 15 వే॥ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.
NTK-311301

CHANGE OF NAME

★Kokkula Manvith, H.No. 1-4-10, Venkampet Road, Sircilla Town & Mandal, Rajanna Sircilla Dist. My Name was changed as Kokkula Vasista Bhargava.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

నియామక పత్రం అందజేత

నియామక పత్రం ఇస్తున్న బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు

ఇబ్రహీంపట్నం, మార్చి 28: బీసీ సంక్షేమ సంఘం మండల అధికార ప్రతినిధిగా ముద్దం నరేశ్‌ను నియమించినట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నల్ల వెంకటేశ్వర్లు గురువారం తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో నరేశ్‌కు నియామక పత్రం అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన సంఘం జాతీయ అధ్యక్షుడు జాజాల శ్రీనివాగౌడ్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మండబేరి నరేశ్, బొమ్మల శంకర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మామిడాల శిరీష్‌కుమార్, ఆవుల శ్రీకాంత్, మాచర్ల సదానందం, బాలె అజయ్, సురేశ్, శివ, బాస నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

బర్రెకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేస్తున్న పశువైద్యాధికారి

కోరుట్ల రూరల్, మార్చి 28: మండలంలోని నాగులపేట, పైడిమడుగు గ్రామాల్లో పశువులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గురువారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశు వైద్యాధికారులు బక్కయ్య, పూర్ణచందర్, పశువైద్య సిబ్బంది, పశు పోషకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

జగిత్యాల, మార్చి 28: మండలంలోని లక్ష్మీపూర్ ప్రజ్ఞ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు కాలువ అనన్య పూసరి, మహీత్ ఇస్రో నిర్వహిస్తున్న యువిక-యంగ్ సైంటిస్ట్ ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. కాగా, పాఠశాలలో గురువారం విద్యార్థులను కరస్పాండెంట్ జనగామ అనిల్, అకాడమీ ఇన్‌చార్జి జంగిలి రాజశేఖర్, ఉపాధ్యాయులు సాగర్, సంధ్య అభినందించారు.

వేర్వేరు హత్య కేసుల్లో నిందితుల అరెస్టు

ధర్మపురి, మార్చి 28: ధర్మపురి మండలం కమలాపూర్ గ్రామంలో ఈనెల 26న జరిగిన పులి పద్మ హత్య కేసులో నిందితుడు పులి గంగయ్యను గురువారం అరెస్టు చేసినట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు. ధర్మపురి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కమలాపూర్ గ్రామానికి చెందిన పులి గంగయ్య, పులి లక్ష్మణ్‌కు భూతగాదాలు ఉన్నాయి. ఈ క్రమంలో ఈనెల 26న గొడవ జరుగడంతో పులి గంగయ్య భార్య రేణ మనస్తాపానికి గురై ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తన భార్య మృతికి పక్కింట్లో ఉండే తన చిన్నమ్మ పులి పద్మ కారణమని గంగయ్య వెళ్లి ఉలితో పొడిచాడు. తీవ్రంగా గాయపడ్డ పద్మ అక్కడికక్కడే మృతి చెందింది. పద్మ భర్త లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. గురువారం గంగయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో సీఐ రాంనర్సింహారెడ్డి, ఎస్ఐ ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల రూరల్, మార్చి 26: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట గ్రామానికి చెందిన మేడిశెట్టి రమను హత్య చేసిన నిందితుడు ప్రకాశ్‌ను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. హత్యకు ఉపయోగించిన ద్విచక్ర వాహనం, కొడవలి, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రత్యేకాధికారి, ఎంపీవో నీరజ

కోరుట్ల రూరల్, మార్చి 28: అయిలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం ప్రత్యేకాధికారి, ఎంపీవో నీరజ ప్రారంభించారు. అంగన్‌వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు వినతి

జగిత్యాల టౌన్, మార్చి 28: దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు పదోతరగతి స్పాట్ డ్యూటీ నుంచి మినహాయింపు ఇవ్వాలని జిల్లా విద్యాధికారి కార్యాలయంలో డీఈవో డాక్టర్ జగన్మోహన్‌రెడ్డికి యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిరుకోవెల శ్యామ్‌సుందర్, జిల్లా కార్యదర్శి పీవీప్రసాద్ గురువారం వినతి పత్రం ఇచ్చారు. అలాగే, 2021-22 సంవత్సరానికి సంబంధించిన బయోసైన్స్, ఫిజికల్ సైన్స్ స్పాట్ డబ్బులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

దత్తత పిల్లలను సొంత బిడ్డల్లా చూసుకోవాలి

కలెక్టరేట్, మార్చి 28: మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ద్వారా శిశు గృహ నుంచి దత్తత తీసుకున్న చిన్నారులను సొంత బిడ్డల్లా చూసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ, అడాప్షన్ రెగ్యులేషన్స్ ప్రకారం జిల్లా కేంద్రంలోని శిశు గృహలోని చిన్నారిని హైదరాబాద్‌కు చెందిన దంపతులకు గురువారం తన చాంబర్‌లో కలెక్టర్ చేతుల మీదుగా దత్తత ఇచ్చారు. దత్తత తీసుకున్న దంపతులతో కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లల బాగోగులు అడిగి తెలుసుకున్నారు.

రక్తదానం

కోరుట్ల, మార్చి 28: పట్టణంలోని ఓ దవాఖానలో చికిత్స పొందుతున్న హర్షిణి అనే యువతికి గురువారం శస్త్రచికిత్స కోసం 'ఏ' నెగిటివ్ రక్తం అవసరమైంది. తన మిత్రుల ద్వారా విషయం తెలుసుకున్న అనిల్ కుమార్ వెళ్లి రక్తదానం చేశారు. ఇప్పటి వరకు 32 సార్లు రక్తదానం చేసిన అనిల్‌కుమార్‌ను కోరుట్ల సేవాదళ్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజు, నన్నపనేని సేనాపతిరాజు, వైద్యులు, హర్షిణి కుటుంబసభ్యులు అభినందించారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని కలిసిన మాజీ సర్పంచ్

మేడిపల్లి, మార్చి 28: భీమారం మండలం గోవిందారం గ్రామానికి చెందిన తన్నీరు శ్రీనివాస్‌రావు కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నిక కాగా, వెంకట్రావుపేట మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్ గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఒక్కరోజే రూ. 2.38 కోట్ల పన్ను వసూలు

కార్పొరేషన్, మార్చి 28: కరీంనగర్ బల్దియా యంత్రాంగం పన్ను వసూలులో జోరు పెంచింది. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన మొండి బకాయిలను రాబడుతున్నది. ఆర్థిక సంవత్సరం ముగింపునకు ముందే గురువారం ఒక్క రోజే రూ.2.38 కోట్లు వసూలు చేసింది. సర్కారు అమలు చేస్తున్న వన్ టైం సెటిల్‌మెంట్ స్కీంలో భాగంగా వడ్డీపై 90 శాతం మాఫీ ప్రకటించింది. ఇందులో భాగంగా పలు ప్రభుత్వ కార్యాలయాల భవనాల ఆస్తి పన్ను వసూలుపై దృష్టి పెట్టారు. ఆర్టీసీ బస్టాండ్ నుంచి రూ. 1.88,87,368ను గురువారం వసూలు చేశారు. ఆర్టీసీ అధికారులు చెక్కును బల్దియా డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి అందుకున్నారు. అలాగే వివిధ ఇంటి యాజమానుల నుంచి రూ.50 లక్షలకు పన్నులు వసూలయ్యాయి.

హామీలు అమలు చేయాలి

కలెక్టరేట్, మార్చి 28 : అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఉద్యోగులకిచ్చిన హామీలను సత్వరమే అమలు చేయాలని, అఖిల బ్రహ్మణ ఉద్యోగుల సమాఖ్య జిల్లా శాఖ డిమాండ్ చేసింది. గురువారం కోతిరాంపూర్‌లోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సంఘం అధ్యక్షుడు బొప్పరాజు సంజీవరావు పాల్గొని మాట్లాడారు.

గంజాయి నివారణ చర్యలు చేపట్టాలి

ఎస్పీకి వినతిపత్రం ఇస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మహిళా నాయకులు

జగిత్యాల, మార్చి 28: జిల్లాలో గంజాయి సరఫరా, మాదక ద్రవ్యాల నివారణకు చర్యలు చేపట్టాలని ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్‌కు గురువారం జడ్పీ చైర్పర్సన్ దావ వసంత వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అర్బన్ ఎంపీపీ ములాసపు లక్ష్మి, కౌన్సిలర్లు వొద్ది శ్రీలత, ప్రేమలత, ఎంపీటీసీ రెడ్డి రత్నం, మాజీ సర్పంచులు స్వప్న, సరోజన, నాడెం రత్నమాల, ఉప సర్పంచ్ పద్మ, మహిళా నాయకులు శ్రీమంజరి